తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం  సూర్యాపేట

యాద్రాద్రి భువనగిరి

బుధవారం

04 మార్చి 2026

పేజీలు : 8




# విద్య కొంచెం వినోదం బారెడు

- వార్షికోత్సవాల పేరుతో ప్రైవేట్ పాఠశాలలు భారీగా వసూళ్లు
- అదనపు ఖర్చుతో ఆర్థిక భారాన్ని మోయలేని తల్లిదండ్రులు
- అధిక వసులతో దండుకుంటున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం




**మణుగూరు, మార్చి 03 (జనంసాక్షి):** సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది అన్నట్టు మణుగూరు ప్రవేట్ పాఠశాలల తీరు రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతోంది.. ఒకరిని చూసి ఒకరు వింత పోకడలకు దారితీస్తున్నారు.. ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులను వార్షికోత్సవం కార్యక్రమాల పేరుతో భారీ గా రుసుములు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా సంవత్సరం పూర్తయ్యసరికి ఫీజులతోనే కుదేలవుతున్న తల్లిదండ్రులపై ఇప్పుడు ఈ అదనపు వసూలు మరింత ఆర్థిక భారంగా మారుతోంది..విద్యార్థుల నుంచి ఎలా సొమ్ము చేసుకోవాలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం కొత్త దారులు వెతుకుతోంది. తల్లిదండ్రులకు మాత్రం పట్ట పగలు చుక్కలు చూపిస్తున్నారు.. రోజురోజుకు పెరుగుతున్న వింత పోకడలతో తల్లిదండ్రులు ఆర్థిక భారాన్ని మోయలేక ఆత్మహత్యలు శరణ్యం అంటున్న నిరుపేద కుటుంబాలు పరువుకు పంతానికి పోయి అప్పులు పాలవుతున్న తల్లితండ్రులు...

**విద్యా పర్యటన (ఎడ్యుకేషనల్ టూర్):**

టూర్ వినోదం కోసం కాదు విజ్ఞానం కోసం తీసుకెళ్లాలన్న విషయాన్ని మర్చిపోయారు.ప్రతి విద్యార్థి తరగతి గదులకు పుస్తకాలకు పరిమితం కాకుండా ప్రత్యక్షంగా అనుభవం ద్వారా నేర్చుకునేలా తీసుకెళ్లి పర్యటన వారికి ఉపయోగకరంగా ఉండాలి కానీ విద్యాసంబంధం లేని ప్రదేశంలో అనగా నదులు పార్కులు, బహిరంగ ప్రదేశాలలో ఆడుకోవడానికి తీసుకెళ్తున్నారు. దీనివల్ల వారికి ఎలాంటి ఉపయోగం లేదు పైగా అదనపు ఖర్చు.. పర్యటన అంటే కోటలు, చారిత్రక కట్టడాలు, మ్యూజియం, ఆలయాలు చిన్న పెద్ద పరిశ్రమలు, డ్యాములు, వ్యవసాయ క్షేత్రాలు, విజ్ఞాన కేంద్రాలపై అవగాహన కల్పించాలి.

**వార్షికోత్సవాలతో వసూళ్లు:**

వార్షికోత్సవాల పేరుతో విద్యార్థుల నుంచి భారీగా వసూలు చేస్తున్నారు.. **మిగతా 2లో**



మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు జరిగే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..

## చిన్నారుల హోలీ సంబరాలు



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వినాయక నగర్ లో మంగళవారం హోలీ వేడుకలు అత్యంత ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, నీలం రంగుల పొడులను ఒకరికొకరు చల్లుకుని, రంగులమయంగా మారి పోయారు. పిచికారీ లతో నీళ్ల చల్లుకుంటూ నీటి బుడగలు విసురుతూ పిల్లలు ఆనందించారు. డీజే పాటలు హోలీ ప్రత్యేక పాటలతో పిల్లలు ఉత్సాహంగా హోలీ డ్యాన్స్ చేసి ఆనందించారు.

కొండమల్లేపల్లి ,జనంసాక్షి



నమాత్ పల్లి గ్రామంలో శ్రీ పూర్ణగిరి లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ ఆహ్వాన పత్రికను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అందించిన ఆలయ చైర్మన్ రావి సురేందర్ రెడ్డి



## ఎమ్మెల్యేకు హోలీ శుభాకాంక్షలు

### తెలిపిన వలిగొండ నాయకులు

**వలిగొండ, మార్చి 03 (జనంసాక్షి):** హోలీ పండుగ సందర్భంగా వలిగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న, వార్డ్ నెంబర్ బత్తిని నగేష్ గౌడ్, మైసొల్ల ప్రవీణ్ ,కొండూరు సాయి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువ నాయకులు కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు



**తుంగతుర్తి మార్చి 3 (జనంసాక్షి)** హిందూ ముస్లిం ఐక్యతకు ప్రత్యేక గా రంజాన్ పండుగ నిలుస్తుందని అన్నారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు, ఆదివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో తన స్వగృహంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసి మాట్లాడారు, పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు దాతృత్వానికి నిదర్శనం అన్నారు, ఈ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని కోరారు, సర్వ మతాల సారం ఒక్కటేనని ఉపవాస దీక్షలు, ఆరాధన, ప్రార్థనలు, మనుషుల్లో మానవత్వం, ప్రేమ, సోదర భావం, వంటి సద్గుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని కోరారు, గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్ ఉప సర్పంచ్ సరిత, మాజీ సర్పంచ్ చిత్తలూరి సోమశేఖర్, సీనియర్ నాయకులు తన్నీరు యాదగిరి ముస్లిం సోదరులు హాఫీజ్, ఇలియాజ్, మహమ్మద్ సిద్ధిక్, అహ్మద్ హుస్సేన్, షేక్ లతీఫ్, బింగి వెంకటేశ్వర్లు, ప్రవీణ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్



వార్తా లోపలి పేజీలో

## అడవి పంది దాడిలో రైతుకు తీవ్ర గాయాలు



**పెన్ పహాడ్, మార్చి 03(జనంసాక్షి)** రైతుపై అడవి పంది దాడి చేసి గాయ పరచిన సంఘటన మండల పరిధిలోని మాచారం గ్రామం లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఉప్పుల గంగయ్య (53) మంగళవారం ఉదయం తన వ్యవసాయ పొలానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మార్గమధ్యలో ఆయన పై అడవి పంది దాడి చేసింది. అది గమనించిన తోటి రైతులు గమనించి అరుస్తూ వెళ్లగా అడవి పంది తప్పించుకునీ వెళ్లిపోయింది. దాడికి గురైన రైతును చికిత్స నిమిత్తం స్థానికులు హుటాహుటిన 108 లో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైతుకు తీవ్ర గాయాలయ్యాయని గ్రామస్తులు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా కమిటీ ఏర్పాటు

**కోదాడ, మార్చి 3 (జనంసాక్షి)**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా గుండె పంగు రమేష్ నియమితుల య్యారు. మంగళవారం కోదాడ పట్టణంలోని తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు హాజరై గుండెపంగు రమేష్ ని ఎంపిక చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ నాటి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో రకాల ఉద్యమాలు, రహదారుల దిగ్బంధాలు,దీక్షలు,ధర్నాలు, రాస్తా రోకోలు చేపట్టి జైలుకు కూడ వెళ్లానని, నన్ను గుర్తించి నాకు బాధ్యత అప్పగించినందుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమ కారులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి తెలంగాణ అమరుల కుటుం బాలను, తెలంగాణ ఉద్యమ కారులను అందర్నీ కలుపుకొని ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఉద్యమకారుల పక్షాన పోరాటం చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా నాయకులు ఆవుల రామా రావు, తోటపల్లి నాగరాజు, మట్టపల్లి శ్రీనివాస్ ,అంజన్న,చీమ. శేఖర్, గంధం. వెంకటనారాయణ కుదుముల. రాంబాబు, గడ్డం.ఏసు గుండెపంగు. రవి, మాలావత్ శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.





# విద్య కొంచెం వినోదం బారెడు

ఒక్కొక్క విద్యార్థి నుంచి సుమారు రూ 1500 నుంచి 2000 వరకు మేకప్ కాస్ట్యూమ్స్ డాన్స్ కోసం వసూలు చేస్తున్నారు.. సుమారుగా 200 మంది వేసుకున్న ఒక్కొక్కరికి 2000 చొప్పున నాలుగు లక్షల రూపాయలు దండుకుంటున్నారు.. దీనివల్ల ఎవరికి లాభం ఎవరికి నష్టం వార్షికోత్సవం పాఠశాలది..? విద్యార్థులదా..? వారికి ఏం సంబంధం.. గ్రూప్ డాన్స్ లో ఒక విద్యార్థి ఐదు నిమిషాల పాటకు కనీసం ఐదు సెకండ్లు కూడా కనిపించరు. కనీసం కాస్ట్యూమ్స్ అయినా తిరిగి ఇస్తారా అంటే అది లేదు అవి అద్దెకి తీసుకొచ్చి వేసి మళ్ళీ తీసుకెళ్తారు. ఒక విద్యార్థి నుంచి ముందుగానే ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.వచ్చిన తల్లి తండ్రులకు ఒక వాటర్ బాటిల్ సమోసా ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఎడ్యుకేషన్ టూర్ వార్షికోత్సవ వేడుకలు విజ్ఞాన సదస్సు లు ఇత రాత్ర ఖర్చులతో తల్లిదండ్రులకు అదనంగా ఆర్థిక భారం మోయలేక తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై అధిక ఖర్చుల నియంత్రణ చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.




# మల్లయ్య మృతికి ఘన నివాళి

## కుటుంబానికి ఆర్థిక సాయం: కొండేటి మల్లయ్య

**మాడుగులపల్లి, మార్చి 3 (జనంసాక్షి):**

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం గ్యారకుంటపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకుపల్లి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య మంగళవారం చెరుకుపల్లి మల్లయ్య నివాసాన్ని సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండేటి మల్లయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మల్లయ్య చేసిన సేవలు మరువలేనివని, ఆయన మృతి గ్రామానికి, పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, తక్షణ ఆర్థిక సహాయం కింద 10,000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ బోడ యాదయ్య, నాయకులు వెంకన్న, కొండేటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించిన సర్పంచ్ విక్రమ్

**రామన్నపేట, మార్చి 3 (జనంసాక్షి):** మండలం లోని ఇంద్రపాలనగరంలో మంగళవారం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను గ్రామ ప్రజలు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరు కుంటూ గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యువతి, యువకులు చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు మోదుగు పూలతో హోలీ వేడుకలు ఘనంగా డీజే చప్పుళ్లతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ వరికుప్పల స్వామి, యువ నాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్, చిన్నపాక శ్రీనివాస్, సింగణబోయిన జంగయ్య,మందడి విధ్యాసాగర్ రెడ్డి,మందడి శ్రీధర్ రెడ్డి,కాటపల్లి సిద్ధమ్మ యాదయ్య,రేపాక సత్తయ్య, రాస వెంకటేష్, రవ్వ నర్సింహా, రాజన్నగారి రమేష్,మంటి లింగస్వామి, మంటి రమేష్,గోళ్లేపల్లి యాదయ్య,చిన్నపాక సురేష్, బొల్లనర్సింహా, బొల్ల మచ్చి, కంబాలపల్లి శ్రీశైలం, నక్క వెంకటేష్, కొమ్మగోని సంజీవ, జిట్టబోయినవెంకటేష్, బోనగిరి మధు, వెలిమినేటి నరేష్, బోనగిరి సంజీవ,గర్దాస్ శ్రీకాంత్, గడ్డం సాయి, గర్దాస్ వెంకటేష్,నల్ల రమేష్, నల్ల భాస్కర్, నాగు రాము, నాగు ఉపేందర్, నిమ్మగడ్డ పద్మారావ్ తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

## సాహితి హైస్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్

**సూర్యాపేట (జనంసాక్షి):**

విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కేంద్రంలోని సాహితి హైస్కూల్ కరస్పాండెంట్ తీగల ఉపేందర్ రావు అన్నారు.సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ సమీపంలో గల సాహితీ హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా క్రమశిక్షణ కు మారుపేరుగా సాహితీ స్కూల్ నిలుస్తూ ఎంతో మంది విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించామని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సమయాన్ని వృధా చేయకుండా కష్టపడితే ఏదైనా రంగంలో విజయం సాధించవచ్చని పేర్కొన్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థుల సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు,విద్యార్థులతల్లిదండ్రులుతదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా గ్రీన్ హోలీ వేడుకలు

**సూర్యాపేట(జనంసాక్షి):**

హోలీ పండుగ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద సహజ రంగులతో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రీన్ హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది మాట్లాడుతూ సహజ, ఆర్గానిక్ రంగులతో హోలీ వేడుకలు జరుపుకోవడం ఆరోగ్యానికి, పర్యావరణానికి మంచిదని అన్నారు. హానికం మైనటువంటి రంగులతో హోలీ జరుపుకోవడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలతో పాటు నీరు కలుషితమై పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు.సహజరంగులతో హోలీ వేడుకలను నిర్వహించడం అభినందనీయం అని అన్నారు.సహజ రంగుల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు హోలీ వేడుకలను ఘనంగా జరిపారు.ఈ వేడుకల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్, గ్రీన్ ట్రస్ట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముప్పారపు నరేందర్, డాక్టర్ తోట కిరణ్, ఉప్పల శ్రవణ్, ముప్పారపు నాగేశ్వరరావు, అడ్వకేట్ శశిధర్, దేవరశెట్టి నాగరాజు, కౌన్సిలర్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్,వందనపు శ్రీదేవి,రాచర్ల కమలాకర్, రాచకొండ శ్రీనివాస్,గ్రీన్ క్లబ్ సభ్యులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.









# శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణం

**మిర్యాలగూడ (మార్చి 04) జనంసాక్షి :**

నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణం మంగళవారం తెల్లవారుజామున వేదంపండితులు సూర్యనారాయణ శర్మ, సతీష్ శర్మ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణం లో గ్రామ ప్రజలు సుమారు 300మంది దంపతులుపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలోని పక్క మండలాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరినీచారు.అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవానీచనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది తో కలిసి బందోబస్త్ నిర్వహినీచారు.ఈ కార్యక్రమం లో దేవాలయ కమిటీ చెర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, సర్పంచ్ లు సందీప్, భరత్ దేవాలయ ఈఓ మృత్యాంజయ శాస్త్రి ధర్మకర్తలు గ్రామప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా సూర్యాపేట పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని సూర్యాపేట పబ్లిక్ స్కూల్ 25వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం రాత్రి లక్ష్మీ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ , మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు నామ అరుణ, బత్తుల ఝాన్సీ రమేష్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శేషగాని నరేష్ గౌడ్ మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నత ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

### సర్పంచ్ జటంగి సరిత కృష్ణ యాదవ్



**నూతనకల్ మార్చి 3 ( జనం సాక్షి)**
మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన పిర్నాక్ లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది మంగళవారం స్థానిక సర్పంచ్ జటంగి సరిత కృష్ణ యాదవ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బిఆర్ఎస్ నాయకుడు గాజుల తిరుమల్ రావు మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయంగా అందించే క్వింటా బియ్యాన్ని లక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బయ్య లింగయ్య యాదవ్ గాజుల ఉపేందర్ తూముల వెంకటేశ్వరరావు గాజుల విజయ్ కుమార్ మల్లయ్య సుదర్శన్ వెంకటేశ్వర్లు కట్ట మల్లయ్య బయ్య లింగయ్య నెల్లుట్ల మల్లయ్య తదితరులు ఉన్నారు.

## హోలీ వేడుకల్లో చిన్నారులు

### అంబరాన్నంటిన సంబరాలు

**నూతనకల్ మార్చి 3 (జనంసాక్షి)**
హోలీ వేడుకలను మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరుపుకున్నారు చిన్నారులు,యువతి యువకులు, మహిళలు, చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ జరుపుకున్న హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సవాల నడుమ గడిపారు.



## ఘనంగా హోలీ వేడుకలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువకులు, మహిళలు, చిన్నారులు, పెద్దలు రంగులను చల్లుకుంటూ హోలీ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.











## ఘనంగా హోలీ సంబరాలు

### రంగుల్లో మునిగి తేలిన యువతీ, యువకులు, చిన్నారులు

**హాలియా, మార్చి 3 జనంసాక్షి:**
హోలీ సంబరాలను ఊరువాడా, పట్టణం, పల్లె, తేడా లేకుండా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. హాలియా మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు చిన్నా, పెద్దా, మహిళలు, పురుషులు, వృద్ధులు, చిన్నారులు తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు, రంగు నీళ్లు చల్లుకుంటూ, కేరింతలు కొ డుతూ, నృత్యాలు చేస్తూ హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ప్రజలంతా ఉత్సాహంగా రంగుల్లో మునిగి తేలడంతో సంబరాలు అంబరాన్ని అంటాయి. మధ్యాహ్నం మూడు గంటల తర్వాత చంద్రగ్రహణం ఉండడంతో పగలు ఒంటి గంట వరకే ప్రజలు హోలీ సంబరాలను జరుపుకున్నారు. ఈ హోలీ వేడుకలలో ప్రజలు ఎక్కువ వరకు సహజసిద్ధ మైన రంగులనే ఉపయోగించడం మంచి పరిణామం. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ చింతల చంద్రా రెడ్డి హోలీ వేడుకలో పాల్గొన్నారు. హోలీ సంబరాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకుగాను పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

## ఆవనగంటి గోపాల్ మృతి బాధాకరం

### బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి

**రామన్నపేట, మార్చి 3 (జనంసాక్షి):**
మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆవనగంటి గోపాల్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా బిఆర్ఎస్ నాయకుడు ఎడ్ల మహేందర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 10,000 రూపాయలు మరియు గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ 5000 రూపాయలు మృతుని కుమారుడు మహేష్ (గ్రామపంచాయతీ సిబ్బంది) కు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గోపాల్ మరణించడం చాలా బాధాకరమని, ఆవనగంటి మహేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండదండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల రాజకుమార్, బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు సండ్ల లింగయ్య మరియు పాశం సతీష్ రెడ్డి జింక శేఖర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సంస్కార్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని సంస్కార్ స్కూల్ 11వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ. షఫీ వుల్లా , కౌన్సిలర్ వెలుగు వెంకన్న పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేవరకు విశ్రమించవద్దని అన్నారు. అనంతరం ఆ స్కూల్ కరస్పాండెంట్ గుండా సతీష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యేలా సులభరీతిలో విద్యా బోధన జరుగుతుందన్నారు. చిన్నారులను వారికి ఆసక్తి ఉన్న రంగాలను గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కనుల పండుగగా పానకాల లక్ష్మీ నరసింహ స్వామివారి కళ్యాణ మహోత్సవం





**చింతకాని, మార్చి3 (జనంసాక్షి)** చింతకాని మండల పరిధిలోని , సీతంపేట గ్రామంలో స్వయంభుగా కొలువైన మహి మాన్వితమైన శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామివారి కళ్యాణ మహోత్సవం సోమవారం రాత్రి అత్యంత వైభవంగా, భక్తి పారవశ్యంతో జరిగింది. ఆలయ ప్రాంగణం దీపాలంకరణలతో ప్రకాశిస్తూ, మంగళ వాయిద్యాల నాదాల మధ్య జరిగిన ఈ దివ్య కళ్యాణం కనుల పండుగగా నిలిచింది. చంద్రగ్రహణం కారణంగా సాధారణ తేదీ కంటే ఒక రోజు ముందుగానే ఈ కళ్యాణాన్ని నిర్వహించారు. ఆగమ శాస్త్రోక్త విధానాలను కచ్చితంగా పాటిస్తూ, బ్రాహ్మణో త్తముల సాక్షిగా స్వామివారి దివ్య కళ్యాణం అత్యంత రమణీయంగా సాగింది. వేద మంత్రోచ్చారణల మధ్య లక్ష్మీ సమేతంగా స్వామివారికి తాళంబ్రాలు సమర్పించగా, భక్తుల హర్షధ్వానాలు ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించాయి. సుమారు ఐదు గ్రామాలకు చెందిన భక్తులు ఈ మహోత్సవానికి భారీగా తరలివచ్చి, స్వామివారి దివ్య దర్శనం పొందారు. కళ్యాణం అనంతరం తీర్థప్రసాదాలను భక్తి భావంతో స్వీకరించారు. స్వామివారి కటాక్షం అందరిపై ప్రసరించాలని భక్తులు ప్రార్థించారు. ఆలయ అర్చకులు రమణాచార్యులు సంప్రదాయాలను అనుసరించి కళ్యాణ తంతును ఎంతో కమనీయంగా నిర్వహించారు. ప్రతి ఘట్టాన్ని భక్తులకు అర్థమయ్యే విధంగా వివరించి, సందర్భోచితమైన మాటలతో భక్తులను మంత్రముగ్ధులను చేశారు. ఆ దివ్య దృశ్యం ప్రతి భక్తుని హృదయాన్ని ఆధ్యాత్మిక ఆనందంతో నింపింది. కళ్యాణ తంతులో కాంగ్రెస్ పార్టీ చింతకాని మండల ప్రధాన కార్యదర్శి వెంగళ పాండురంగ చారి, ఆయన సతీమణి పద్మజ దంపతులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వల్ల దుర్గాప్రసాద్ దంపతులు, గ్రామ సర్పంచి ఆళ్ళ మణి పానకాలరావు దంపతులు పీటలపై కూర్చొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వహణ అధికారి చుండూరి రామ కోటేశ్వర రావు , జూనియర్ అసిస్టెంట్ మధు, సిద్దెల నాగరాజు, సిబ్బంది నాగార్జున ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత కలిసి మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

### చంద్రగ్రహణం సందర్భంగా

## చెన్నకేశవస్వామి ఆలయం మూసివేత

### గ్రహణానంతరం శుద్ధి పూజలు



**చింతకాని, మార్చి 3 (జనంసాక్షి):** చింతకాని మండల కేంద్రంలోని శ్రీ భూ, నీలాదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. శాస్త్రోక్త నియమాలు పాటిస్తూ గ్రహణ కాలంలో నిత్యార్చనలు, దర్శనాలు నిలిపివేసినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు. గ్రహణం ప్రారంభానికి ముందుగానే ఆలయ ద్వారాలను మూసివేసి, భక్తుల ప్రవేశాన్ని నిలిపివేశారు. గ్రహణం ముగిసిన అనంతరం సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు చేపట్టనున్నట్లు ఆలయ పూజారి తెలిపారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించబడుతుందని చెప్పారు. చంద్రగ్రహణం సందర్భంగా ఆలయ పరిసరాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంది. ప్రతి గ్రహణం సమయంలో ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయాలను మూసివేయడం ఆనవాయితీ అని ఆలయ వర్గాలు పేర్కొన్నారు. భక్తులు ఈ నిర్ణయానికి సహకరించి, గ్రహణానంతరం జరిగే విశేష పూజల్లో పాల్గొనాలని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కార్యనిర్వాహణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు, అర్చకులు ఫణిహారం శ్రీనివాసాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ సిద్దెల నాగరాజు, ఆలయ సిబ్బంది కోరారు.



## రెబల్లె గ్రామంలో తిరునాళ్ల జాతర మహోత్సవ కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)** సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, రెబల్లె గ్రామంలోని తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా శివాలయం మరియు వెంకటే శ్వర స్వామి ఆలయంలో స్వామిని దర్శించుకుని,ఎద్దుల పందేలను ప్రారంభించిన చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,రేపల్లె సర్పంచ్ అయిలపొంగు మాదవి మరియు ఉపసర్పంచ్ గడ్డం రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ నరసింహమూర్తి,గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తుల సైదిరెడ్డి,సింగ కొండా, ఉపేందర్,పూర్ణచందరావు దేవాలయ చైర్మన్లు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## నాంపల్లిలో ఘనంగా హోలీ సంబరాలు

- రంగులమయమైన నాంపల్లి - ఉత్సాహంగా పాల్గొన్న యువకులు
- కులమతాల భేదం లేకుండా అందరినీ కలిపే స్నేహపూర్వక పండుగ హోలీ



**నాంపల్లి,మార్చి 03 (జనంసాక్షి)** హోలీ పండుగను మనం వసంత కాలం రాకను చాటిచెప్పే వేడుకగా తెలుగు రాష్ట్రాల్లో, భారతదేశమంతటా ఈ పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ పండగను నాంపల్లి మండల వ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా చిన్న,పెద్ద తేడాలు లేకుండా,కులమతాల తేడా లేకుండా ఎంతో ఉల్లాసంగా స్నేహపూర్వకంగా అన్ని గ్రామాలలో జరుపుకున్నారు. హోలీ మంగళవారం జరుపుకోవాలా,బుధవారం జరుపుకోవాలా అని కొంత గందరగోళంగా ఉన్న చివరకి మంగళవారం రోజునే పండగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో హోలీ ఆడుతున్న యువకులు మాట్లాడుతూ రాక్షస రాజైన హిరణ్యకశిపుడు తన కొడుకు ప్రహ్లాదుడిని చంపడానికి తన చెల్లెలు హోలిక సహాయం కోరతాడు. మంటల్లో కాలాకుండా ఉండే వరం ఉన్న హోలిక, ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చోబెట్టుకుని మంటల్లో దిగుతుంది. కానీ దైవకృప వల్ల ప్రహ్లాదుడు సురక్షితంగా బయట పడతాడు, హోలిక కాలి బూడిదవుతుంది. ఇది చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంమని అలాగే శివుడి తపస్సును భంగం చేసినందుకు మన్మథుడిని శివుడు తన మూడవ కన్ను తెరిచి భస్మం చేస్తాడు,దీని జ్ఞాపకార్థం హోలీ ముందు రోజు రాత్రి కామదహనం చేస్తారనీ హోలీకి ముందు రోజు రాత్రి కట్టెలు, పిడకలతో మంటలు వేసి (కామదహనం) పాత వస్తువులను, నెగటివ్ ఆలోచనలను ఆ మంటల్లో వేసినట్లుగా భావిస్తారు. మరుసటి రోజు ఉదయం నుండి చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడుపుతారు. ముఖ్యంగా గులాల్ (పొడి రంగులు) మరియు నీళ్లతో తడుచుకుంటూ వేడుక చేసుకుంటారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా జైపాల్ రెడ్డి,నాంపల్లి సంజీవ,గంజి సంజీవ, మునగాల శ్రీధర్ రెడ్డి,కస్తూరి రాము, కామిశెట్టి సుమన్, కస్తూరి మహేష్, నాంపల్లి గిరిబాబు, గొల్లూరి రాజ్ మోహన్, సతీష్ నాంపల్లి, మల్లిఖార్జున్ ,పంగనురి, ఉడత అంజి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ లో ఘనంగా హోలీ సంబరాలు

**మర్రిగూడ, మార్చ్ 3 (జనంసాక్షి)** మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీష–లోకేష్ గౌడ్ ఆధ్వర్యంలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. యువత డీజే చప్పుడలతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ,రంగుల వర్షంలో తడుస్తూ ఆనందోత్సాహాలతో పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలంతా కలిసి కలర్లు చల్లుకుంటూ, ఒకరికి ఒకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఐక్యతను చాటుకున్నారు. రంగుల పండుగ హోలీ గ్రామంలో సంతోషం, స్నేహం, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మహేశ్వరం రమేష్ ,వార్డ్ సభ్యులు గ్యార వెంకటమ్మ యదయ్య,నల్ల చంద్రశేఖర్ ,కొండాపురం నరేష్,మరియు చెరుకు శ్రీరాములు గౌడ్,కొలుకులపల్లి యదయ్య ,యండి యూసుఫ్ జరిగింది.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**రామన్నపేట, మార్చి 3 (జనంసాక్షి):** మండలంలోని సిరిపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నందిపాటి రామలింగం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10,000 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ రెడ్డి 50 కిలోల బియ్యం, 2వ వార్డు సభ్యులు గాదె శంకరయ్య రూ.2000, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం 1000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూనూరు ముత్తయ్య, అప్పం శ్రీరాములు, పోలెపాక కృష్ణ, గంజి శ్రీనివాస్, కూనూరు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కల్మషం లేని చిన్నారుల ఆనంద హోలీ

**వలిగొండ ,మార్చి 03(జనం సాక్షి)** ప్రకృతి కొత్త చిగుళ్ళతో ముస్తాబయ్యే మధుర వసంతంలో ఉత్సవంగా చేసుకున్న వేడుక హోలీ. మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో హోలీ సందర్భంగా చిన్నారులు ఒక్కరికి ఒకరు రంగులు పూసుకొని తమ యొక్క ఆనందాన్ని పంచుకున్నారు.



## అంబరాన్నంటిన హోలీ సంబరాలు



**చంద్రుగొండ, మార్చి 3 (జనంసాక్షి):** చంద్రుగొండ మండలంలో హోలీ సంబరాలు అంబరాన్ అంటాయి చిన్న పెద్ద పిల్లలు అందరు కలిసి హోలీ వేడుకల్లో పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని సంబరాలు చేసుకున్నారు. ఉదయం నుంచే గ్రామాల్లో సంబరాలు ప్రారంభమయ్యాయి. పిల్లలు పెద్దలు కుటుంబాలు కలిసి హోలీ సంబరాల లో పాల్గొన్నారు. హోలీ వేడుకలతో షాపుల్లో రంగుల అమ్మకాలు పెరిగాయి. రంగులను నీళ్లలో కలిపి ఒకరిపై ఒకరు చల్లుకొని మధ్యాహ్నం వరకు సంబరాల్లో మునిగిపోయారు.

## కల్లూరు మండలంలోకోలాహలంగా హోలీ సంబరాలు

### హనుమా తండా గ్రామంలో మున్సిపల్ చైర్మన్ దరావత్ మోహన్ నాయక్ స్వగృహంలో అంబరాన్నంటిన హోలీ సంబరాలు



**కల్లూరు మార్చి 03 (జనంసాక్షి):** ప్రజలు హోలీ సంబరా లను కోలాహలంగా మంగళ వారం జరుపుకున్నారు. మండల పరిధిలోని హను మాతండా గ్రామంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ బంజారా గిరిజన ముద్దుబిడ్డ ధారావత్ మోహన్ నాయక్ స్వగృహంలో వందలాదిమంది అభిమానులు, గిరిజన ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మున్సిపల్ కౌన్సిలర్లు సమక్షంలో హోలీ సంబరాలు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ ఉల్లాసంగా ఉత్సాహంగా అంగరంగ వైభవంగా జరుపుకున్నారు .. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ మాట్లాడుతూ ప్రకృతి పం డుగ హోలీని ఆనం దోత్సా హాలతో ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, పండుగ సంబరాలను సహజ సిద్ధమైన రంగులు చల్లుకుంటూ కోలాహలంగా, సాంప్రదాయ పద్ధతులతో ప్రజల అందరితో కలిసి సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. కులమతాలకు అతీతంగా సమైక్యతను చాటుతూ జరుపుకునే ఏకైక పండుగ హోలీ అని పేర్కొన్నారు. ఈ వేడుకలలో మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు దాసరి సుధారాణి, ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు గూగులోతు ప్రసాద్, నోటి కృష్ణారెడ్డి, జంగం నరసింహారావు, దామాల్ రాజు, ఉబ్బన శ్రీను, తదితరులు చైర్మన్ మోహన్ నాయక్కు హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ఓబుల రావు బంజర, గన్యా తండా, చంద్యా తండ, లక్ష్మీపురం, బత్తులపల్లి, ఎర్ర బంజర, రామకృష్ణాపురం, ఖాన్ ఖాన్ పేట , వాచ్య నాయక్ తండ, తదితర గ్రామాల్లో రంగుల జల్లుకుంటూ హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ

### మధిర మున్సిపల్ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం

**మధిర, మార్చి 03 (జనంసాక్షి) :** రంగుల పండుగ హోలీ సందర్భంగా మున్సిపాలిటీలోని ప్రజలందరికీ మున్సిపల్ చైర్ ర్సన్ సాయిని సుజాత శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని ఆమె తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రసాయనాలతో తయారైన హానికరరంగులను ఉపయోగించకుండా సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఉత్సవంగా హోలీ నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ, వాటి విలువలను భావి తరాలకు అందించేలా పిల్లల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని సామినేని సుజాత కోరుకున్నారు.





## మద్దిన్ని అశోక్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

**వైరా మార్చి 3 జనంసాక్షి**

వైరా మున్సిపాలిటీ 8 వ వార్డు నందు సీనియర్ టీడీపీ నాయకులు మద్దిన్ని రామారావు కుమారుడు మద్దిన్ని అశోక్ ఆకస్మిక మరణం చెందినారు ఆ విషయం తెలిసి వారి నివాసానికి చేరుకొని మద్దిన్ని అశోక్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అంతిమయాత్రలో పాల్గొన్న శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వారితో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, డాక్టర్ కాపా మురళి కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, వైరా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కిలారు సురేందర్, పోటు మధు, కన్నెగంటి నగేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొతుకూరి వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబుకు

## ఘన సన్మానం

**కల్లూరు మార్చి 03(జనంసాక్షి)**

కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబును లింగాల గ్రామానికి చెందిన జంజునూరి రాములు కుటుంబ సభ్యులతో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఇటీవల జరిగిన కల్లూరు మున్సిపాలిటీలో ఎన్నికల్లో కారుణ్య రెడీమేడ్ డ్రెస్సెస్ నిర్వాహకులు సామాజిక సేవకులు అంబేద్కర్ నగర్ కు చెందిన మిత్రుడు ఉబ్బనరాంబాబు 16వ వార్డు కౌన్సిలర్ గా స్వతంత్ర అభ్యర్థిగాఎన్నికై చరిత్ర సృష్టించటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఉబ్బన రాంబాబుని శాలువా తో తమ కుటుంబ సమేతం గా ఘనంగా సత్కరించినట్లు రాములు తెలిపారు మాట్లాడుతూ తన మిత్రుడు కుటుంబ సమేతంగా సన్మానించడం పట్ల కౌన్సిలర్ రాంబాబు ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా హోళి వసంత పౌర్ణమి వేడుకలు

- వసంత రుతువు ఆరంభం ప్రకృతి మార్పుకు చిహ్నం..
- గురు ఉపదేశాలు గురు పూజోత్సవానికి పౌర్ణమి ప్రత్యేకమైనది

**మణుగూరు, మార్చి 03 (జనంసాక్షి):** అంతర్భాగంలో దాగి ఉన్న జ్ఞానం బయటకు తీసేది ధ్యానం అన్నింటికి కంటే జ్ఞానం గొప్పదని పంచముఖ వేద గాయత్రి ఆలయ వ్యవస్థాపకులు, ధర్మకర్త దయానిధి అక్కినేపల్లి వసంతాచార్యులు పేర్కొన్నారు. మంగళవారం మణుగూరు మండలం జయశంకర్ నగర్లోని శ్రీ శ్రీ శ్రీ అనంత సద్గురు ఆత్మ బోధామృత గాయత్రి జ్ఞాన పీఠం వద్ద వసంత పౌర్ణమి సందర్భంగా గణపతి నవగ్రహ పూజ తో పాటు హోమం నిర్వహించారు...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది హోళి, వసంత పౌర్ణమి, చంద్రగ్రహణం మూడు కలిసి వచ్చాయి. హోలీ పండుగ కుటుంబంలో ఐక్యతను సూచిస్తుంది వసంత పౌర్ణమి గురు ఉపదేశాలు తీసుకుని శుభదినం రాధాకృష్ణ కళ్యాణం మనసులకు దేవునికి మధ్య జరిగే ఆధ్యాత్మిక బంధం... ఒక్కొక్క దానికి ఒక్కో ప్రత్యేకత దాగి ఉందని అన్నారు. 2026 మార్చి 3న హోలీ పౌర్ణమి నాడు అరుదైన చంద్రగ్రహణం రావడం విశేషం. ఇది ఆధ్యాత్మికంగా చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుందని తెలిపారు.

**హోలీ పండుగ :**

ఫాల్గుణ మాసంలో వచ్చే పౌర్ణమి (ఫాల్గుణ పూర్ణిమ), వసంత రుతువు ఆరంభంలో జరుపుకుంటారు. ఇది చెడుపై మంచి సాధించిన విజయానికి (హోలికా దహనం) చిహ్నంగా చెప్పుకుంటారు. ఇది మనలోని చెడు ఆలోచనలు, ఈర్ష్యా ద్వేషాలను అగ్నిలో కాల్చివేసి, సానుకూలతను ఆహ్వానించడాన్ని సూచిస్తుంది. ప్రతి రంగుకు ఓ ప్రత్యేకత స్థానం ఉంది. రంగులు పూసుకోవడం ద్వారా ధనిక, పేద, కులమతాల భేదాలను మర్చిపోయి, అందరూ ఒక్కటవుతారని, శత్రువులు కూడా మిత్రులవుతారని నమ్ముతారు. ప్రకృతి రంగుల మార్పుకు ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారు.

**వసంత పౌర్ణమి:**

వసంత రుతువు ఆరంభం శీతాకాలం ముగిసి, చెట్లు పూత పూసే వసంత రుతువు రాకకు, ప్రకృతిలో వచ్చే మార్పులకు ఈ పౌర్ణమి సంకేతం. పౌర్ణమి గురువును పూజించే రోజు ఆత్మవికాసానికి అనుకూలమైన రోజు గురువుని స్మరించి పూజించటం వల్ల జ్ఞాన వృద్ధి చెందుతుంది. పూర్వకాలంలో మహర్షులు శిష్యులు గురు ఉపదేశాలు శాస్త్ర అధ్యయనం దీక్షలు పౌర్ణమి రోజున తీసుకుంటారు అందుకే దీనికి అంత ప్రత్యేకత సంతరించుకుంది.



**రాధాకృష్ణుల కళ్యాణం:**

హోలీ పండుగ రోజున రాధాకృష్ణ వివాహం చేస్తారు. ఈ వివాహం శరీర సంబంధమైనది కాదు రాధా (మనషుల ఆత్మ) కృష్ణుడు (దైవ తత్వం) మన ఆత్మ దేవుడితో ఒక్కటే స్థితినే రాధాకృష్ణ కళ్యాణంగా భావిస్తారు. భక్తుడికి భగవంతుడికి మధ్య ఆధ్యాత్మిక బంధం ఏర్పడిన రోజు మన జీవితంలో ప్రేమ, ఐక్యత, శాంతి రావాలని రాధాకృష్ణ కళ్యాణం చేస్తారు.

**పౌర్ణమి రోజున గురువును ఎందుకు పూజిస్తారు..:**

పౌర్ణమి రోజున గురువును ఎందుకు పూజించాలి అంటే దానికి శాస్త్రీయ ఆధ్యాత్మిక కారణాలు అనేక ఉన్నాయి "గురు" అంటే "గు "అజ్ఞానం (చీకటి) "రు "అంటే వెలుగు అజ్ఞానాన్ని తొలగించి వెలుగును ప్రసాదించేవారే గురువు గురు పౌర్ణమి రోజున చంద్రుడు సంపూర్ణంగా ప్రకాశిస్తాడు చంద్రుడు మనస్సుకు అధిపతి కావడం వల్ల ఇవాళ గురు ఉపదేశాలు తీసుకుంటారు. గురువు జీవన మార్గదర్శి జీవితంలో ధర్మం , కర్మ, మోక్షం వైపు నడిపించేవారు గురువు. నడక మాట విలువలు నేర్పిన వారు తల్లిదండ్రులు, విద్య బుద్ధి క్రమశిక్షణ వినయం నేర్పిన వారు గురువు ఆత్మజ్ఞానం మోక్షమార్గం చూపించేవారు ఆధ్యాత్మిక గురువు ఈ ముగ్గురి కి సమాన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి శిష్యుడికి ఉండాలని తెలిపారు..

ఈ కార్యక్రమంలో గురువులు, దయానిది అక్కినేని పల్లి వసంత చార్యులు లీలావతి,అద్దంకి నరేష్ లాస్య దంపతులు, నాదెళ్ల ముత్యాలరావు నెట్టెం రాధాకృష్ణ, శిష్యులు.. గిరి ప్రసాద్, గద్దం నారాయణ, శ్రీనివాస్ సదా, బొల్లు సత్యవతి, రామ సీతమ్మ, గద్దం కళ్యాణి, నాగార్జున సంధ్య,మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్



## 30 గ్రామాలకు నిలిచిపోయిన నిటి సరఫరా !

### కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో బ్రహ్మోత్సవాల్లో చిరు వ్యాపారులకు ఇబ్బందులు

**అన్నపురెడ్డిపల్లి మార్చ్ 3 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో వేలాది మంది భక్తులు తరలివచ్చే శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సమయంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి మండలంలో రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులు రోడ్డు కాంట్రాక్టు నిర్లక్ష్యంగా వైఖరితో 30 గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం, శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో చిరు ఇబ్బందికి గురిచేసిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మిషన్ భగీరథ వాటర్ లీక్ అవ్వడం తో ఆలయ గ్రౌండ్లో చిరు వ్యాపారులు అవస్థలు పడుతున్న నేపథ్యంలో చర్యలు చేపట్టని అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ముందుకు సాగడం లేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్య కారణంగా అన్నపురెడ్డిపల్లి మండలం, చండ్రుగొండ మండలం, సత్తుపల్లి మండలంలోని కిష్టారం గ్రామానికి నీటి సరఫరా చేసే హెవీ మిషన్ భగీరథ పైప్ లైన్ పైకాంట్రాక్టరు నిర్లక్ష్యం పనిచేసేటప్పుడు పైపులైన్ డ్యామేజ్ కారణంగా నీటి సరఫరాకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు పండుగ పర్వదినాన నీరు లేక 30 గ్రామాల ప్రజలు ఇబ్బందులు కారణం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ధోరణి రోడ్డు నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ స్పందించి కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పోచంపల్లిలో ఘనంగా హోలీ వేడుకలు



**భూదాన్ పోచంపల్లి, మార్చి 3 (జనంసాక్షి):**
మండలంలోని గ్రామాలు, పట్టణ కేంద్రంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. యువత, పిల్లలు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ప్రజలకు హోలీ శు భాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని ప్రధాన వీధులు రంగుల మయమయ్యాయి.

# మాడుగులపల్లిలో ఘనంగా హోలీ సంబరాలు

## ఎంపీడీవో, ఎస్సై, ప్రజాప్రతినిధులు





**మాడుగులపల్లి, మార్చి3 (జనంసాక్షి):**
మాడుగులపల్లి మండల కేంద్రంలో హోలీ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక విలేకరుల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రంగుల పండుగలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వంశీధర్,స్థానిక ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ.. సమాజంలో నిరంతరం వార్తల సేకరణలో నిమగ్నమయ్యే విలేకరులు, అందరినీ ఏకం చేస్తూ ఇలా పండుగ జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. రంగుల పండుగ హోలీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు. సర్పంచ్ అరూరి నరేష్, ఉప సర్పంచ్ మల్లేపల్లి వెంకన్న మాట్లాడుతూ గ్రామంలో సోదరభావాన్ని పెంపొందించేలా ఇలాంటి వేడుకలు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం ఒకరికొకరు రంగులు పూసుకుని, మిఠాయిలు తినిపించుకుని పండుగ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన వివిధ పత్రికలవిలేకరులు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిర్యాలగూడ లో ఘనంగా హోలీ వేడుకలు

## ఎమ్మెల్సీ, డి యస్ పి తో కలిసి హోలీ జరుపుకున్న ఎమ్మెల్యే

**మిర్యాలగూడ (మార్చి 04) జనంసాక్షి :**
మిర్యాలగూడ లో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకరనాయక్, డియస్పీ రాజశేఖర్ రాజు తో కలిసి రంగులు పూసుకొని ఒకరికిఒకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు. మంగళవారం ఉదయం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కి వచ్చి ఎమ్మెల్యే కి రంగులు పూసి శుభాకాంక్షలు తెలియజేశారు..







# రెడ్ మూన్ చంద్రగ్రహణం ఎలా ఏర్పడుతుంది?

- ○చంద్రగ్రహణం సందర్భంగా లింగోటంలో ఆసక్తికర ఘటన
- ○పళ్ళెంలో రోకలిని నిలబెట్టిన యువ దంపతులు

**నాంపల్లి, మార్చి 03 (జనంసాక్షి)**
చంద్రుడు భూమి యొక్క ఛాయ గుండా ప్రయాణించి నప్పుడు సంపూర్ణ చంద్ర గ్రహణం జరుగుతుంది,ఇది చంద్రుని ఉపరితలంపై ప్రత్యక్ష సూర్యకాంతి ప్రసరించకుండా అడ్డుకుంటుంది . అయినప్పటికీ, కొంత ఎర్రటి కాంతి భూమి యొక్క వాతావరణం ద్వారా పరోక్షంగా చంద్ర ఉపరితలానికి చేరుకుంటుంది , చంద్రుడిని ఎరుపు, పసుపు లేదా నారింజ రంగులో ముంచెత్తుతుంది. సూర్యకిరణాలు వాతావరణం గుండా వెళుతున్నప్పుడు, కాంతి వర్ణపటంలోని కొన్ని రంగులు – వైలెట్ స్పెక్ట్రం వైపు ఉన్నవి – రేలీ స్కాటరింగ్ అనే దృగ్విషయం ద్వారా ఫిల్టర్ చేయబడతాయి .రంగురంగుల సూర్యోదయాలు,సూర్యాస్తమయాలకు కారణమయ్యే యంత్రాంగం ఇదే. ఎరుపు తరంగదైర్ఘ్యాలు ఈ ప్రభావం వల్ల తక్కువగా ప్రభావితమవుతాయి, కాబట్టి చంద్రుని ఉపరితలాన్ని చేరే కాంతి ఎర్రటి రంగును కలిగి ఉంటుంది, దీని వలన పూర్తిగా గ్రహణం చెందిన చంద్రుడు ఎరుపు రంగులోకి మారతాడు. వాతావరణం యొక్క కూర్పును బట్టి, కాంతి వర్ణపటంలోని వివిధ భాగాలు ఫిల్టర్ చేయబడతాయి, కాబట్టి సంపూర్ణ చంద్ర గ్రహణం సమయంలో చంద్రుడు పసుపు, నారింజ లేదా గోధుమ రంగులో కూడా కనిపించవచ్చు దీనినే రెడ్ మూన్ అంటారు.

**అనాదిగా వస్తున్న గ్రహణ సమయంలో పళ్ళెంలో రోకలి నిలబెట్టే పద్ధతి**

గ్రహణం సమయంలో రోకలిని నిలబెట్టడం అనేది మన దేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో తరతరాలుగా వస్తున్న ఒక ఆసక్తికరమైన నమ్మకం గ్రహణం పట్టిన సమయంలో ముఖ్యంగా సూర్యగ్రహణం రోజున రోకలిని ఒక పళ్లెంలో లేదా నేల మీద నిలబెడితే, అది ఎటువంటి ఆధారం లేకుండా నిటారుగా నిలబడుతుందని చాలామంది నమ్ముతారు. మంగళవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం ఏడు గంటల వరకు సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా స్వాములవారి లింగోటం గ్రామంలో తిరుమణి శివకుమార్ అంజలి దంపతులు ఒక్క పళ్ళెం లో రోకలినీ నిలబెట్టి చాలా ఆశ్చర్యానికి గురయ్యారు,వారి ఇంటి పక్కన ఉన్నవారు అందరూ వచ్చి ఈ ఘటనను ఆసక్తిగా చూసారు.







**శివకుమార్ అంజలి దంపతులు స్వాములవారి లింగోటం గ్రామం**

మన పూర్వీకులు గ్రహణ సమయాన్ని లెక్కించడానికి లేదా గ్రహణ ప్రభావం ఎంతవరకు ఉందో తెలుసు కోవడానికి ఇదొక సూచికగా భావించేవారు. రోకలి నిలబడితే గ్రహణం ప్రారంభమైందని, అది పడిపోతే గ్రహణం పూర్తయిందని సంకేతంగా తీసుకునేవారు. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ చూడడానికి మాత్రం చాలా ఆశ్చర్యకరంగా ఉంది



**నాంపల్లి జూనియర్ కళాశాల భౌతికశాస్త్రం అధ్యాపకులు ఎమ్ బ్రహ్మచారి**

ఇది కేవలం గురుత్వాకర్షణ శక్తి, సమతుల్యతకు సంబంధించిన విషయం. గ్రహణానికి, రోకలి నిలబడటానికి ప్రత్యక్ష సంబంధం లేదని సైన్స్ చెబుతోంది. రోకలి అడుగు భాగం చదునుగా ఉంటే, దానిని ఏ రోజైనా నిలబెట్టవచ్చు. అయితే గ్రహణం సమయంలో భూమి, చంద్రుడు, సూర్యుడు ఒకే సరళరేఖలోకి రావడం వల్ల కలిగే గురుత్వాకర్షణ మార్పుల వల్ల ఇలా జరుగుతుందని కొందరు వాదిస్తుంటారు, కానీ దీనికి బలమైన ఆధారాలు లేవు.